
చంద్రగిరి అసెంబ్లీ బ్యాలెట్ నమూనా

Ready

Ballot Unit

వరుస సంఖ్య	అభ్యర్థి పేరు	అభ్యర్థి ఫోటో	గుర్తు	ఓటు
1	చెవిరెడ్డి మోహిత్ రెడ్డి			
2				
3				
4				
5				
6				
7				
8				
9				
10				
11				
12				


“సీలింగ్ ఫ్యాన్” గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి నన్ను అసెంబ్లీ అభ్యర్థిగా గెలిపించ ప్రార్థన...

మన చంద్రగిరి అసెంబ్లీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ

చంద్రగిరి అసెంబ్లీ బ్యాలెట్ నమూనా

Ready   Ballot Unit

వరుస సంఖ్య	అభ్యర్థి పేరు	అభ్యర్థి ఫోటో	గుర్తు	ఓటు
1	చెవిరెడ్డి మోహిత్ రెడ్డి			
2				
3				
4				
5				
6				
7				
8				
9				
10				
11				
12				

"సీలింగ్ ఫ్యాన్" గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి నన్ను అసెంబ్లీ అభ్యర్థిగా గెలిపించ ప్రార్థన...

మన చంద్రగిరి అసెంబ్లీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ

క్లుప్తంగా

వేడుకగా భాష్యకార్ల ఉత్సవం



భాష్యకార్ల ఊరేగింపు సందర్భంగా హారతి సమర్పణ

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో ఆదివారం భాష్యకార్ల(శ్రీరామానుజాచార్యుల) ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ప్రతి రోజు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు భాష్యకార్ల వారిని బంగారు తిరుచ్చిపై ఆలయ చిన్న మాడ వీధి ఉత్సవం, సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7గంటల వరకు పెద్ద మాడవీధి ఉత్సవం నిర్వహించారు. ఉదయం ఊరేగింపు అనంతరం ఆలయంలో తిరుమంజనం, శాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృ దినోత్సవం



మాతృమూర్తులను సత్కరిస్తున్న విశ్రాంత ప్రిన్సిపల్ స్వరాజ్యలక్ష్మి

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామాలయం దక్షిణ మాడా వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో ఆదివారం సాయంత్రం అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని పలువురు మాతృమూర్తులను ఆహ్వానించి వారిని సముచిత రీతిన సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ చిత్రపు స్వరాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తల్లి గొప్పతనాన్ని వివరించి మాతృమూర్తులను సన్మానించారు. చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకుడు చిత్రపు హనుమంతరావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అందిరికి పంచిపెట్టారు. హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కేంద్రం సభ్యులు జయలక్ష్మి, రాజ్యలక్ష్మి, పద్మావతి, ప్రభావతి, రచయిత దూబగుంట రామకృష్ణ, రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి, పలువురు మాతృమూర్తులు పాల్గొన్నారు.

గొప్ప తాత్వికవేత్త భగవద్ రామానుజులు



సదస్సులో మాట్లాడుతున్న ఆచార్య కె.రాజగోపాలన్

తిరుపతి కల్చరల్: శ్రీవైష్ణవాన్ని, అష్టాక్షరి మంత్రం లోని అర్థాన్ని, సామాన్యులకు మోక్ష మార్గాన్ని ఉపదేశించిన గొప్ప తాత్విక వేత్తగా, సామాజిక సంస్కర్తగా భగవద్ రామానుజాచార్యులు నిలిచిపోయారని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యరులు కె.రాజగోపాలన్ ఉద్ఘాటించారు. టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మూడు రోజులుగా అన్నమాచార్య కళామందిరంలో చేపడుతున్న శ్రీరామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆచార్య కె.రాజగోపాలన్ రామానుజాచార్యులు – తిరుమల కైంకర్యాలు అనే అంశంపై ఉపన్యసించారు. రామానుజాచార్యుల మేనమామ తిరుమలనంబి తిరుమల శ్రీవారికి నిత్య కైంకర్యాలు చేశారని, శ్రీఅనంతాళ్వారు పుష్ప కై ంకర్యాలు నిర్వహించారని వివరించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రాజ్యలక్ష్మి బృందం ఆలపించిన భక్తి సంకీర్తనలు భక్తులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ పురుషోత్తం , భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో హెల్త్ అసిస్టెంట్




గాంధీరోడ్డులో కూటమి ఎన్నికల ప్రచారంలో హెల్త్ అసిస్టెంట్ రమేష్(వృత్తంలోని వ్యక్తి)

తిరుపతి తుడా: సార్వత్రిక ఎన్నికల ముగింపు ప్రచారంలో ప్రభుత్వ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పాల్గొని కూటమి అభ్యర్థిని గెలిపించాలంటూ ప్రచారం చేశాడు. తిరుపతి నగరంలో శనివారం కూటమి తరఫున బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, టీడీపీ నేత నారా లోకేష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. స్థానిక గాంధీరోడ్డులో నిర్వహించిన ఎన్నికల ర్యాలీకి టీడీపీ నాయకుడు మబ్బు దేవనారాయణరెడ్డి ఇతర పార్టీ నాయకులతో కలిసి హెల్త్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు. అందరితో ఆగకుండా టీడీపీ జెండా చేతబట్టి నినాదాలు చేయడం చర్చనీయాంశమైంది. చంద్రగిరి మండలం కొటాల పంచాయతీలోని పబ్లిక్ హెల్త్ సెంటర్‌లో రమేష్ కాంట్రాక్ట్ పద్ధతిలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రమేష్పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

కుట్రను ఛేదించి.. కరుణ చూపి

- క్రమబద్ధీకరణతో చారిత్రక నిర్ణయం
- తిరుపతిలో 178 ఎకరాలకు 22ఎ నుంచి విముక్తి
- 5,989 కుటుంబాలకు మేలు
- 2018లో కుట్రపూరితంగా నిలుపుదల
- రిజిస్ట్రేషన్‌లపై నిషేధం తొలగించిన ప్రభుత్వం
- ఏడాది క్రితమే నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ నిర్ణయం
- ఇప్పటికే పలువురికి రిజిస్ట్రేషన్లు
- మరో 13,080 కుటుంబాలకు మేలు
- ఇచ్చిన మాట ప్రకారం ఆ భూములకు మోక్షం కల్పించిన ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



తిరుపతి తుడా: నగరవాసులకు నాటి చంద్రబాబు పాలన శాపంగా నిలిచింది. నగరంలోని వందలాది ఎకరాల భూములపై ఉక్కుపాదం మోపుతూ 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి ప్రజల నడ్డివిరిచారు. నాటి పాలకులు కుట్రపూరితంగా వ్యవహరించడంతో ప్రజలు ఐదేళ్లపాటు అనిశ్చితిలో గడిపారు. సొంత భూములు, ఇళ్లస్థలాలు ఉన్నా వాటికి విలువలేకుండా చేశారు. రిజిస్ట్రేషన్‌లపై ఉక్కుపాదం మోపి వేలాది మంది కడుపుకొట్టారు. తద్వారా ప్రజల స్థిరాస్తుల క్రయవిక్రయాలను అడ్డుకున్నారు. తక్కువ ప్రాంతాల్లో ఇబ్బందులను బూచిగా చూపించిన నాటి చంద్రబాబు ప్రభుత్వం 2018లో రిజిస్ట్రేషన్‌లను నిలుపుదల చేస్తూ తీసుకున్న నిర్ణయం స్థానికులకు శాపంగా మారింది. దీంతో భూములను అమ్ముకోలేక, ఉన్న భూములకు విలువ లేకుండా చేసిన ఘనత నాటి చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుంది.

నాటి పాలకుల కక్కుర్తి

నాటి ప్రభుత్వం 22ఏతో భూముల రిజిస్ట్రేషన్‌లను అడ్డుకోగా స్థానిక ఆ పచ్చ పార్టీ నేతలకు ఆ నిబంధన వరంగా మారింది. తమ భూములపై ఉన్న నిషేధాన్ని తొలగించాలని ప్రజలు అనేక మార్లు మొరపెట్టుకున్నారు. ఇదే అవకాశంగా భావించిన పచ్చ నేతలు 22ఏ జాబితా నుంచి మీ భూములను తొలగించాలంటే ఒక్కొక్కరు రూ.10 లక్షలు ఇవ్వాలనే డిమాండ్ తెచ్చారు. దీంతో యజమానులెవ్వరూ ముందుకు రాకపోవడంతో సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. 2019 ఎన్నికల్లో నిషేధిత జాబితా విషయాన్ని స్థానికులు భూమన కరుణాకరరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తనకు మద్దతు ఇస్తే 22ఏ నుంచి భూములకు విముక్తి కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

సీఎంను ఒప్పించి.. ప్రజలను మెప్పించి

గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తనదైన శైలిలో సమస్య పరిష్కారానికి పావులు కదిపి విజయం సాధించారు. తీవ్ర కసరత్తు అనంతరం తిరుపతి భూములపై విధించిన రిజిస్ట్రేషన్ల నిలుపుదల అంశాన్ని ఆయన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి 22ఏ జాబితా నుంచి 178 ఎకరాల భుములకు విముక్తి కల్పించారు. ఆపై ఉత్తర్వులు వెలువడడంతో ఇటీవల వేలాది మందికి భూముల రిజిస్ట్రేషన్ సజావుగా సాగింది. ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యను ఎట్టకేలకు పరిష్కరించడంతో స్థానికుల్లో ఆనందాన్ని నింపారు.

22ఎ జాబితా నుండి విముక్తి పొందిన ప్రాంతాలు...

తంబువానిగుంట, కొర్లగుంట, నవోదయ కాలనీ, ఎరుకల కాలనీ, చంద్రశేఖరరెడ్డి కాలనీ, మారుతి నగర్, పూలవాని గుంట, ఆటోనగర్, అంబేద్కర్ కాలనీ, గొల్లవానిగుంట, బొమ్మగుంట, సూరయ్య కట్ట, ఎల్బీ నగర్, సత్యనారాయణ పురం, శ్రీకృష్ణ నగర్, గాయత్రి నగర్, సుందరయ్య నగర్, సింగాల గుంట, రెడ్డిగుంట, తాతయ్యగుంట

మరో 13,080 కుటుంబాలకు విముక్తి

తిరుపతి నగరంలో మరో 13,080 కుటుంబాలు కూడా కొన్ని దశాబ్దాలుగా 22ఎ సమస్యనే ఎదుర్కొంటున్నారు. వీటిపై ఉన్న నిషేధాన్ని తొలగించేందుకు తిరుపతి ఎమ్మెల్యే ఇప్పటికే ప్రయత్నాలు మెదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ భూ సమస్య పరిష్కారమైతే ఎస్ఆర్ పల్లి పరిధిలో శ్రీకృష్ణ నగర్, గాయత్రి నగర్, ఎల్బీ నగర్, సుందరయ్య నగర్, సారధి నగర్, నెహ్రూ నగర్, సూరయ్య కట్ట, వరద రాజనగర్, సింగాలగుంట, బొమ్మగుంట, తాతయ్యగుంట, సప్తగిరి నగర్, కొర్లగుంట, నవోదయ కాలనీ, లీలామహల్ సెంటర్, చంద్రశేఖర్ రెడ్డి కాలనీలోని మిగిలిన ప్రాంతం, కొర్లగుంట మారుతి నగర్, పూలవాని గుంట, కృష్ణారెడ్డి నగర్, ఆటో నగర్, అంబేద్కర్ కాలనీ, గొల్లవానిగుంట, రెడ్డిగుంటలోని 13,080 కుటుంబాలకు మేలు చేకూరనుంది.

తిరుపతి గంగ జాతర పోస్టర్లు ఆవిష్కరణ



గంగ జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆలయ ఈఓ కె.మమత, వ్యాపార సంస్థల ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: తిరుపతి గ్రామదేవత శ్రీతాతయ్యగుంట గంగమ్మకు మంగళవారం చేపట్టే చాటింపుతో అమ్మవారి గంగజాతర ఆరంభం కానుంది. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి గంగమ్మ తల్లి జాతరను పురస్కరించుకొని తిరుపతి నగరంలోని వ్యాపార సంస్థలు అమ్మవారి జాతర ప్రచారం పోస్టర్లు, కరపత్రాలు, ఆహ్వాన పత్రికలు, బారికేడ్లు, డస్ట్‌బిన్స్ తదితర సామగ్రిని ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతర పోస్టర్లు, కరపత్రాలు, ఆహ్వాన పత్రికలను ఆలయ ఈఓ కె.మమత వ్యాపార సంస్థల ప్రతినిదులతో కలిసి ఆవిష్కరించారు. శుభమస్తు షాపింగ్ మాల్ అధినేతలు బయ్యా శ్రీనివాసులు, బయ్యా రవికుమార్ ఆధ్వర్యంలో 25 బారికేడ్లు, 2 వేల పోస్టర్లు, 25 డస్ట్‌బిన్లు, ఒక వాటర్ కూలర్ అందించారు. అలాగే సీఎంఆర్ షాపింగ్ మాల్ వారు 17 బారికేడ్లు, రెండువేల పోస్టర్లు, కరపత్రాలు అందజేశారు. మెడిమిక్స్ సంస్థ వారు జాతర ఆహ్వాన బుక్‌లెట్స్, 2 వేల పోస్టర్లు, 20 బ్యానర్లు, అభిరుచి ఫుడ్స్ వారు ప్రసాదం బ్యాగులు, జాతర కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఈఓ కె.మమత మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీర్చే తిరుపతి గ్రామదేవత గంగమ్మ తల్లి జాతర సందర్భంగా వ్యాపార సంస్థలు తమ వంతు సాయంతో సహకారం అందించి అమ్మవారిపై తమ భక్తిని చాటుకోవడం అభినందనీయమన్నారు. వారం రోజులపాటు అత్యంత వేడుకగా జరిగే అమ్మవారి జాతర మరింత వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తూ జాతర ప్రచారానికి అవసరమైన పోస్టర్లు, కరపత్రాలు, ఆహ్వాన బుక్ లెట్స్, అందించడంతోపాటు జాతరలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బారికేడ్లు అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, శుభమస్తు మేనేజర్ మునిశంకర్, సీఎంఆర్ మేనేజర్ బాలకృష్ణ, వెంకటేష్, మోహన్, మెడిమిక్స్ సంస్థ ప్రతినిధులు మధుసూదన్, నరేంద్రబాబు, కరుణకుమార్ బాలమురుగన్, అభిరుచి ఫుడ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ ఓట్లకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు



సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ పరిశీలిస్తున్న ఆర్ఓ అదితిసింగ్

తిరుపతి తుడా: దొంగ ఓటు వేసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనలు అతిక్రమించినా, అవాంచనీయ సంఘటనలకు పాల్పడినా కేసులు నమోదు చేస్తామని ఆమె తెలిపారు. ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మీడియాతో మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకున్నామని, సోమవారం ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ మొదలవుతుందన్నారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు 5.30 కే హాజరు కావాలని, ఎవ్వరైనా హాజరు కాకపోతే మరో 15 నిమిషాల తర్వాత మాక్ పోల్ నిర్వహిస్తామన్నారు. మాక్ పోల్ అనంతరం ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 3,02,503 మంది ఓటర్లు ఉండగా మొత్తం 274 పోలింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. తిరుపతి అర్బన్ తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ చంద్రమౌళి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పర్యవేక్షించారు.

తొలి ఓటు వేద్దాం..



తిరుపతి యువ ఓటర్లు

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా 42,007 మంది యువ ఓటర్లు తమ ఓటును తొలిసారి సద్వినియోగం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. 18.12 లక్షల మంది ఓటర్లు తమ ఓటును ప్రశాంతమైన వాతావరణంలో సద్వినియోగం చేసుకోవడానికి 2140 పోలింగ్ కేంద్రాలను జిల్లాలో ఏర్పాటు చేశారు. ఆ మేరకు పటిష్టమైన భద్రత కల్పించారు. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటును సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

ఓటు హక్కును వినియోగించుకుంటాం



మా ఓటు హక్కును వంద శాతం వినియోగించుకుంటాం. తొలిసారిగా ఓటు వచ్చింది. ప్రధానంగా అర్బన్ ప్రాంతాల్లో ఓటు శాతం తగ్గిపోతుంది. యువత ఓటును వినియోగించుకోవడమే కాకుండా మీ పరిసర ప్రాంతాల్లోని వారికి ఓటు విలువను తెలియజేయాలని అవగాహన కల్పించారు. ఈ క్రమంలో నా ఓటు హక్కును వినియోగించుకుంటా.

–ఎస్. భూమిక, డిగ్రీ విద్యార్థిని, తిరుపతి

గంట సమయం కేటాయించాలి



ఓటు వేయడానికి ఎన్నికల ఒక్క రోజు మే 13వ తేదీన గంట సమయం కేటాయిస్తే సరిపోతుంది. మన ఓటును మనం సద్వినియోగం చేసుకుంటే అందులో ఎంతో సంతృప్తి ఉంటుంది. ఐదేళ్లకు ఒక్కసారి వచ్చే ఓటును తప్పకుండా అంతా వినియోగించుకోవాలని అభిప్రాయపడుతున్నాను. ప్రధానంగా యువత ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి సహకరించినట్లు భావించాల్సి ఉంటుంది.

– బి.మోహన్‌నాయక్, డిగ్రీ విద్యార్థి, తిరుపతి

తొలి ఓటు వేస్తున్నాం...



సార్వత్రిక ఎన్నికల్లో సోమవారం తొలి ఓటు వేస్తున్నాం. ఓటు వేయడానికి ఆసక్తిగా ఉన్నాం. రాజ్యాంగం మాకు కల్పించిన ఓటును తప్పకుండా సద్వినియోగం చేసుకుంటాం. మాతోపాటు అందరికి తెలియజేస్తున్నాం. మీ ఓటును మీరు వినియోగించుకోండి. అందులో ఎంతో సంతృప్తి ఉంటుందని సూచిస్తున్నాం.

–ఎస్. యమున, తిరుపతి, డిగ్రీ విద్యార్థిని

నేడు నా మొదటి ఓటు వేస్తా...



నా జీవితంలో తొలిసారిగా ఓటును సోమవారం వేయడానికి సిద్ధంగా ఉన్నా. ఉదయమే నా ఓటును వేయాలని భావిస్తున్నా. పేదవారు, ధనవంతులు అంటూ తేడాలు లేకుండా రాజ్యాంగం అందరికీ కల్పించిన హక్కు ఓటుగా భావిస్తున్నాం. తప్పకుండా నా ఓటును నేను సద్వినియోగం చేసుకుంటాను.

– మనోహర్‌రెడ్డి, చంద్రగిరి, డిగ్రీ విద్యార్థి

ఎన్నికల సందర్భంగా స్విమ్స్‌లో నేడు ఓపీలకు సెలవు

తిరుపతి తుడా: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోలింగ్ నిర్వహిస్తుండడంతో స్విమ్స్ ఓపీ, ఓటీ సేవలకు సెలవును ప్రకటించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసర విభాగం మాత్రమే అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. 14వ తేదీ మంగళవారం నుంచి అన్ని వైద్య సేవలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. పేషెంట్లు విషయం తెలుసుకుని సహకరించాలని ఆయన కోరారు.

సుందర కూడళ్లు ... ఆధ్యాత్మిక పరవళ్లు



ఇరుకురోడ్లు.. ఎక్కడచూసినా ట్రాఫిక్ ఇక్కట్లు.. కూడళ్లలో వాహనదారుల అవస్థలు.. పార్కింగ్ కష్టాలు.. ఇదీ ఒకప్పటి తిరుపతిలో పరిస్థితి. ఇప్పుడు ఈ పరిస్థితి మారింది. కూడళ్ల విస్తరణతోపాటు ఫ్రీ లెఫ్ట్ రోడ్ల అభివృద్ధితో వాహనదారుల కష్టాలకు చెక్ పెడుతోంది. తిరుపతి నగరపాలకసంస్థ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో నగరంలో కూడళ్ల విస్తరణ, ఫ్రీ లెఫ్ట్‌లు, లింక్ రోడ్ల అభివృద్ధి పరుగులు పెట్టింది. ఎదురైన అనేక అవరోధాలను అధిగమించి నిర్మించిన ఫ్రీలెఫ్ట్‌లు, కూడళ్ల విస్తరణ తిరుపతికి కొత్త కళ తీసుకువచ్చింది.

– తిరుపతి తుడా

తిరుపతి నగరం ప్రముఖ యాత్రా స్థలం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. దీనికితోడు సుమారు నాలుగు లక్షలకు పైగా జనాభా ఉంది. జనాభా, రవాణాకు అనుగుణంగా రోడ్లు లేకపోవడంతో దశాబ్దాలుగా ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి చొరవ తీసుకొని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించి ట్రాఫిక్‌ను ఉప సంహరించాలని సంకల్పించారు. కూడళ్ల వద్ద రోడ్డు విస్తరణతో పాటు ఫ్రీలెఫ్ట్‌ల ఏర్పాటుపై దృష్టి సారించారు. టీటీడీ యాజమాన్యం, ఎస్వీ యూనివర్సిటీ అధికారులతోపాటు ప్రైవేటు స్థలాల యజమానులను ఒప్పించి రోడ్లు, కూడళ్ల విస్తరణకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే మ్యూజిక్ కాలేజీ, క్యాంపస్ స్కూల్ వద్ద ఫ్రీ లెఫ్ట్, కోర్టు వీధి విస్తరణకు స్థలాన్ని సేకరించారు. టౌన్ క్లబ్ కమిటీని ఒప్పించి ఫ్రీలెఫ్ట్ రోడ్డు సాధించారు.

వెంకన్న కృపతో తిరునగరికి మహర్దశ

- టీటీడీ సహకారంతో తిరుపతిలో సరికొత్త రహదాలు
- నగరంలోని 12 రోడ్ల బాధ్యత పూర్తిగా టీటీడీదే..
- గత పాలకుల నిర్లక్ష్యంతో అటకెక్కిన నిబంధన
- నేటి పాలకుల హయాంలో తిరిగి పునరుద్ధరణ
- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రత్యేక చొరవ



తిరుపతి తుడా: ఆధ్యాత్మిక నగరం తిరుపతి అభివృద్ధికి టీటీడీ పెద్దన్న పాత్ర పోషిస్తోంది. భక్తులు, యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే రోడ్ల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తోంది. తిరుమల తరహాలో రోడ్లను సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతూ భక్తులను ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తుతోంది. మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ ప్రజారవాణాకు అధిక ప్రాధాన్యమిస్తోంది. మౌలిక వసతులతో పాటు గతంలో ఎవరికీ సాధ్యంకాని విధంగా పదుల సంఖ్యలో రోడ్ల నిర్మాణాలు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరుపతిలోని 9 రహదారుల నిర్వహణ బాధ్యతను గతంలో టీటీడీ చేపట్టింది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2018లో నిబంధన కొనసాగింపు ప్రక్రియను పునరుద్ధరించలేకపోయారు. దీంతో 2019 నుంచి వీటి నిర్వహణాభారం మున్సిపల్ కార్పొరేషన్‌పై పడింది. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి చొరవతో ఆ రోడ్ల నిర్వహణ బాధ్యత నిబంధనను తిరిగి పునరుద్ధరించేలా చొరవ తీసుకున్నారు. దీంతోపాటు మరో 3 రహదారుల నిర్వహణ బాధ్యతలను టీటీడీ చేపట్టింది. యాత్రికులు ఎక్కువగా రాకపోకలు సాగించే కరకంబాడి రోడ్డు, రేణిగుంట రోడ్డు, నారాయణాద్రి హాస్పిటల్–తిరుచానూరు రహదారుల బాధ్యతలను టీటీడీ చేపట్టడంతో ఈ 13 రోడ్లకు మహర్దశ పట్టిందనే చెప్పాలి. ప్రస్తుతం ఈ రహదారులను సుందరంగా... ఆహ్లాదకరంగా నిర్మిస్తోంది. రోడ్లకు ఇరువైపులా పచ్చదనం, మధ్యలో డివైడర్లు, పూల మొక్కలతో పాటు శంఖుచక్రాలు, దేవతా మూర్తుల ప్రతిమలతోపాటు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో ముంచెత్తేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే కొన్ని నూతన రహదారులు వాహనదారులు, పర్యాటకులు, స్థానికులను ఆనంద డోలికల్లో ఓలలాడిస్తున్నాయి. కార్పొరేషన్‌పై పడిన అదనపు భారం తొలగడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

నగరాభివృద్ధిలో టీటీడీ పెద్దన్న పాత్ర

తిరుపతి అభివృద్ధిలో టీటీడీ ప్రధాన భూమిక పోషిస్తోంది. రోడ్లు, టీటీడీ భవనాలు, ఆలయాలను నగరాలకు తలమానికంగా తీర్చిదిద్దుతోంది. రూ.684 కోట్ల అంచనాలతో ప్రారంభమైన శ్రీనివాససేతు ఫ్లెటోవర్ నిర్మాణంలో 67 శాతం అంటే రూ.458.28 కోట్లు ఖర్చు చేస్తోంది. వాటితోపాటు నగరంలో చేపట్టిన రోడ్ల పనుల కోసం ప్రతి ఏటా లక్షల రూపాయలను వెచ్చిస్తోంది.

భారం మోపి.. నిబంధనలు తుంగలో తొక్కి

తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 9 రోడ్ల అభివృద్ధికి టీటీడీ సహకరిస్తూ వచ్చేది. ప్రతి ఐదేళ్లకోసారి ఈ ఆదేశాలను పునరుద్ధరించాల్సి ఉంది. 2018లో అప్పటి పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ నిబంధన అర్థాంతరంగా ఆగిపోయింది. అప్పటి నుంచి ఈ రోడ్ల బాధ్యతలు మున్సిపల్ కార్పొరేషన్ పర్యవేక్షించడంతో దానిపై ఏటా రూ.25 లక్షల వరకూ అదనపు భారం పడింది. అధికారులు చొరవ తీసుకొని టీటీడీ ఉత్తర్వులను తిరిగి పునరుద్ధరించి ఉంటే కార్పొరేషన్‌కు లక్షల్లో మిగిలేది.



కరకంబాడి రోడ్డు

టీటీడీ చేపట్టిన రోడ్లు

భవానీనగర్ సర్కిల్ – నంది సర్కిల్, అలిపిరి – నంది సర్కిల్ , ఎంఆర్‌పల్లి పోలీస్‌స్టేషన్ జంక్షన్ – తుమ్మలగుంట, అన్నారావు సర్కిల్ – రుయా సర్కిల్, లక్ష్మీపురం సర్కిల్ – తిరుచానూరు మార్కెట్ యార్డు, లక్ష్మీపురం కూడలి – ఎంఆర్‌పల్లి కూడలి, టౌన్ క్లబ్ – అలిపిరి, టీటీడీ రెండో సత్రం – టీవీఎస్ షోరూమ్, కృష్ణాపురం ఠాణా – పేరూరు జంక్షన్, లీలామహల్ కూడలి – కరకంబాడి, రామానుజ సర్కిల్ – రేణిగుంట, నారాయణాద్రి హాస్పిటల్ – తిరుచానూరు జాతీయ రహదారి కూడలి



ప్రకాశం రోడ్డు లోని ఫ్రీ లెఫ్ట్ లు



విద్యుత్ వెలుగుల్లో అలిపిరి రోడ్డు